నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం 19 డిసెంబర్ 2023 పేజీలు 8
పల్నాడు జిల్లా



## ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని సన్మానించిన యెనుముల

3వ పేజీలో



## శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణం

3వ పేజీలో



- సామాజిక అంశంగానే పదవులు ఇచ్చా
- కష్టకాలంలో పార్టీని ఆదుకున్న వారికి పదవులు ఇచ్చా
- ఓసి సీట్లలో బడుగు వర్గాలకు భాగం కల్పించా..
- అధిష్టానం సర్వేలో నియోజకవర్గంలో 61 శాతం ప్రజామోదం
- ఎడ్యుకేషన్, పరిశ్రమల హబ్‌గా పల్నాడు
- గురజాల నుంచి వెళ్లవలసి వస్తే.. చరిత్ర సృష్టించే వెళతాం
- రాజకీయ చరిత్ర ఉన్న "కాసు" కుటుంబం నుంచి వచ్చా అవినీతిని అంటించుకోను
- గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడి

### ఆకలి వేస్తే.. చావనైనా చస్తాను..

# గడ్డి మాత్రం తినను



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు, పిడుగురాళ్ల**

గత వారం రోజులుగా గురజాల నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు రోజురోజుకు హీట్ పెంచుతూనే ఉన్నాయి. స్వపక్షంలోనే విపక్షంగా మారిన కొందరు నేతల పరోక్ష రాగాలకు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పరోక్షంగానే సమాధానాలు ఇచ్చారు. ఒకవేళ గురజాల నుంచి వెళ్లవలసి వస్తే చరిత్ర సృష్టించే వెళ్తాం కానీ.. అవినీతి మరక అంటించుకొని పోమన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సామాజిక సాధికారత లో భాగంగా పదవులు ఇచ్చిన వైనాన్ని తెలియజేసేందుకు శనివారం పిడుగురాళ్ల ఆర్ అండ్ బి బంగ్లాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. నాపై కొందరు అవినీతి పంకలం అంటించాలని చూస్తున్నారు. 2014 లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన దగ్గర నుంచి గురజాల నియోజకవర్గం లో ఆటవిక రాజ్యాన్ని చవి చూస్తున్నారన్నారు. వైసిపి కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టి హింసించార న్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేందుకు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో గురజాల నియోజకవర్గంలో అడుగు పెట్టానన్నారు. అడుగుపెట్టిన దగ్గర నుంచి మిగతా 3వ పేజీలో



### ఏపీలో ఆరోగ్యశ్రీ
# కొత్త కార్డులు

- పరిమితి రూ.25 లక్షలకు పెంపు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర్

**నరసరావుపేట మేజర్ న్యూస్**

ప్రతి ఇంటిలో ఆరోగ్యశ్రీ కార్డులు ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సీఎం జగన్ కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక నుంచి ఆరోగ్యశ్రీ పరిమితి రూ 25 లక్షలకు పెంచారు. ఇదే సమయంలో కొత్త ఫీచర్లతో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. వాలంటీర్లు..ఆరోగ్య సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లనున్నారు. అలాగే ఈ పథకం ద్వారా వైద్యం ఎలా పొందాలనే దానిపైనా అర్హులకు అవగాహన మిగతా 3వ పేజీలో

# టీడీపీకి భారీ షాక్..!!?



## వైసీపీలోకి రాయపాటి ఫ్యామిలీ..!?

**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్**

ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాలు చక చకమారు తున్నాయి. ప్రధాన పార్టీలలో జంపింగులు మొదలయ్యాయి. జిల్లా రాజకీయా లలో ఒకప్పుడు చక్రం తిప్పిన రాయపాటి ఫ్యామిలీ మళ్లీ పూర్వ వైభవం తెచ్చుకునేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రాయపాటి సాంబశివరావు, కన్నా లక్ష్మీనారాయణ మధ్య ఆధిపత్య పోరు నడుస్తుండేది. సుమారు రెండున్నర దశాబ్దాలుగా ఇద్దరి మధ్య సాగిన ఆధిపత్య రాజకీయం లో ఒకసారి రాయపాటిది పై చేయి సాధిస్తే, మరోసారి కన్నాది పై చేయిగా ఉండేది. ఇద్దరు మధ్య పచ్చగడ్డి వేస్తే మండే విధంగా ఒకరు ఒక పార్టీలో ఉంటే మరొకరు ప్రత్యర్థి పార్టీలో ఉండే వారు. 2014 ముందు ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాయపాటి సాంబశివరావు టిడిపిలో చేరారు. ఈ నేపథ్యంలో 2014లో టీడీపీ నుంచి నరసరావుపేట ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. 2019లో మిగతా 3వ పేజీలో

## జడ్పీ స్థలం విషయంపై జిల్లా పరిషత్ చైర్మన్‌ను కలిసిన కౌన్సిలర్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణంలోని జడ్పీ స్థలం విషయంపై... జిల్లా పరిషత్ చైర్మన్ ను 11 వ వార్డ్ వైసీపీ కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్ కలిశారు. సత్తెనపల్లి మున్సిపల్ 11 వ వార్డ్ పరిధిలోని జిల్లా పరిషత్ కు కొంత స్థలం ఉందని, అది అన్యాక్రాంతం కాకుండా చూడాలని, అందులో వాణిజ్య సముదాయంకు ఉపయోగపడేలా గదులు నిర్మించి, ప్రారం భంకు నోచుకోని గెస్ట్ హౌస్ భవనంను ఉపయోగిం చేలా చూడాలని, కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్ కుమార్ సోమవారం గుంటూరు జిల్లా చైర్పర్సన్ కత్తెర హెన్లీ క్రిస్టీయాను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందించారు. అనంతరం కౌన్సిలర్ సతీష్ మీడియా తో మాట్లాడుతూ... జిల్లా పరిషత్ చైర్మన్ జెడ్పీ స్థలం ను త్వరలో వాడుకలోకి తెస్తామని, పెండింగ్ పనుల నిమిత్తం కొంత నిధులు మంజూరు చేశామని, విలువైన ఆ స్థలం ప్రభుత్వ స్థలమని, ఆ స్థలంను అన్యాక్రాంతం కాకుండా తక్షణమే అక్కడ ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయిస్తా మని, త్వరలోనే సందరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## రానున్న రోజుల్లో మంచి రోజులు వస్తాయి బ్రహ్మారెడ్డి



రెంటచింతల,మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం గాలి వీస్తోందని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన రెంటచింతలలోని అంబేద్కర్ కాలనీలో తెదేపా దళిత నేత దేగల ఎలీషా ఇంట జరిగిన పుష్పాలంకరణ పేరంటం విందుకు ఆయన హాజరై చిన్నారి రెబుకను ఆశీర్వదించారు.అనంతరం స్థానిక తెదేపా నాయకులతో సమావేశమై మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పాలనలోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని, ఉత్తమ పరిపాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. తెదేపా అధికారంలోకి వస్తేనే మనుగడ సాధ్యమని,వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపాకు అండగా నిలిచి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలన్నారు.రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని, అత్యధిక మెజార్టీ సాధించే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, దండే శివయ్య, సుమంత్ రెడ్డి,రాజారెడ్డి, మామిడి రవి, దేగల దానయ్య, షేక్ బుజ్జి, నారాయణపురం శ్రీనివాసరావు,భరత్ ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో పూడికలు, మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టిన "బొర్రా"





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం 6 వార్డు లో కాలువల్లో పేరుకుపోయిన పూడికలు, మట్టి రోడ్డు నిర్మాణంను సోమవారం సత్తె నపల్లి నియోజకవర్గ జనసేన సమన్వ య కర్త బొర్రా వెంకట అప్పారావు చేప ట్టా రు. ఇక వివరాల్లోకి వెళితే...సత్తెన పల్లి పట్టణంలోని వావిలాల ఘాట్ లో ఉండే 150 నిరుపేద కుటుంబాలను ఆరో వార్డు సమీపంలోకి 2014 లో అప్పటి టిడిపి ప్రభుత్వం తరలించింది. సుమారు 9 సం వత్సరాల నుండి ఆరో వార్డులో నివాసం ఉంటున్న 150 కుటుంబాలు.. ఒక్కో కుటుంబానికి ఒక సెంటు చొప్పున 150 సెంట్లను అప్పటి టిడిపి ప్రభుత్వం కేటా యించి చేతులు దులుపుతుంది. కనీస సౌకర్యాలు లేకుండా తొమ్మిది సంవ త్సరా ల నుంచి పసిపిల్లలు, ముసలివారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సరైన రోడ్డు మార్గం, మరుగుదొడ్లు, సైడ్ కాలువలు, మంచినీటి సౌకర్యలు కల్పించమని, గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వాలకు అనేక వినతులు ఇచ్చినా కూడా పట్టించు కున్న పాపాన పోలేదు. ఈ కాలనీలో నివసించే కుటుంబాలలోని వృద్ధులు, మహిళలు, పసిపిల్లలు తరచూ అనారోగ్య పాలవుతున్నారు. ఒకపక్క దోమలు, మరో ప్రక్క సైడ్ కాలువలులేక పారిశుద్ధ్య లోపం వల్ల మలేరియా, విష జ్వరాలు అనేక రోగాలతో తీవ్ర ఇబ్బం దులకు ఈ కాలనీ వాసులు గురౌతు న్నారు. అయితే ఈ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల ను జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు దృష్టికి రావడంతో,ఆయన ఈ కాలనీని సం దర్శించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను వారంలోపు పరిష్కారం చూపాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అంబటి రాంబాబుకి అల్టిమేటం ఇచ్చారు. వారం తర్వాత కూడా ప్రభుత్వం ఈ కాలనీవాసులకు ఎటువంటి సౌకర్యాలను కల్పించకుంటే.... నేనే ఈ కాలనీకి మట్టి రోడ్డు సైడ్ కాలువలు, ఏర్పాటు చేస్తానని కాలనీ వాసులకు మాటిచ్చారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం సోమవారం కాలనీలో చెట్లు, జమ్ము, గోతులను జేసీబీ ద్వారా పూడ్చే పనిలో నిమగ్నమైయ్యారు.

# భూ హక్కులచట్టం (27/23)వెంటనే రద్దు చేయాలి




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారురి లింగారెడ్డి అధ్వర్యంలో కక్షి దారుల భూ హక్కులను హరించే భూ హక్కులచట్టం ను (27/23)వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సత్తెనపల్లి పట్టణంలోని నాలుగు న్యాయస్థానాలల్లో విధులను బహిష్కరణ చేయటమే కాక, తాలూకా న్యాయస్థానాల భవనం ముందు న్యాయవాదులు ఫ్లెక్సీ పట్టుకొని నినాదాలు చేస్తూ తీవ్ర నిరసనకు దిగారు. అంతేకాకుండా రెవెన్యూ అధికారులను జడ్జిగా చేసే లాండ్ టైట్లింగ్ చట్టం 27/23రద్దుచేయాలని, ప్రజల ఆస్తులకు భద్రతలేని భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి, ప్రజలకు కోర్టులను దూరం చేసే చట్టం రద్దు చేయాలి, ఆస్తుల హక్కులను కోర్టు లే నిర్ధారించాలి, రాజకీయ జోక్యం ఉండే ట్రిబ్యునల్స్ వద్దు... అంటూ పలు నినాదాలు తో సత్తెనపల్లి న్యాయవాదులు తీవ్ర నిరసన తెలిపారు. ఈ నెల 29 వరకు ఈ అంశముపై సత్తెనపల్లి లోని నాలుగు న్యాయస్థానాల్లో విధులు భహిష్కరణ చేయాలని తీర్మానం చేయటం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారురి లింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి.వి.నరసింహశాస్త్రి ,దేవినేని దస్తగిరిరావు, ఇ.ఎల్లారెడ్డి, అంకాళ్ళ వెంకటేశ్వర్లు, అనుమోలు జయరాం, దివ్వెల శ్రీనివాసరావు, నరిశేటి వేణుగోపాలరావు, పోతల రవికుమార్, జొన్నలగడ్డ విజయకుమార్, కొల్లా వెంకటేశ్వరరావు, బత్తిన శ్రీనివాస బాబు, జూపల్లి శేషయ్య, రాజవరపు నరసింహారావు, చిట్టా విజయ భాస్కరరెడ్డి, చావా బాబురావు, బొక్క సంగీతరావు పాల్గొన్నారు.

# మాల మహానాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా " కమల్ కుమార్"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: మాల మహానాడు సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జడ కమల్ కుమార్ ను జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ నియమించారు. సోమ వారం మాల మహానాడు సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం అధ్యక్షతన జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ లు, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన జడ కమల్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎంపిక చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న మండలాలు, గ్రామాలలో ఉన్న మాలల అభివృద్ధికి, వారి ఐక్యతకు కృషి చేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో పని చేస్తూ, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎంపికైన నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జడ కమల్ కుమార్ ని అభినందిస్తూ నియోజకవర్గంలో మాల మహిళలకు ప్రాధాన్యతనిస్తూ మహిళా కమిటీలను కూడా త్వరితగతిన ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. జడ కమల్ కుమార్ మాట్లాడుతూ.. నాకిచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ ప్రతి మండల గ్రామ ప్రాంతంలో తిరిగి మాలలను చైతన్య పరుస్తూ వారిని ఏకతాటిపైకి నడిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు దారా హేమ ప్రసాద్, పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదా బాల, పట్టణ అధ్యక్షులు కూచిపూడి జాన్ బాబు, నియోజకవర్గ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాలే మరియ దాసు, నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు మాలే కిరణ్, ఉద్యోగ సంఘాల సెక్రటరీ బిళ్ళ మేరీలు, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు చావా చంద్ర, ఎర్ర జొన్నల మరియదాసు, ఏకుల రాజశేఖర్, మాతంగి సుధాకర్, జర్రిపోతుల ఇస్మాయిల్ జొన్నలగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు.



# ఏపీ సీఎం జగన్ బీసీలను మోసగించారు: బీజేపీ

నరసరావుపేట, మేజర్‌న్యూస్: ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలను మోసగించారని ఓబీసీ మోర్చ పల్నాడు జిల్లా అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పాలనపై బీసీల ర్యాలీ, మరియు నిరసన కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో భాగంగా సోమ వారం పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు ఆధ్వర్య ంలో జిల్లా కలెక్టర్ లోతెటి శివ శంకర్ కు వినతి పత్రం అందిం చారు. అనంతరం గుడిపల్లి పుల్లారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఓ బీసీ ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్య పూరితం గా ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులోనూ వివక్ష చూపిస్తూ బీసీ లను కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే చూస్తున్నారని, కానీ కేంద్రం లోని భాజపా ప్రభుత్వం బీసీ ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచి ప్రజలను నిర్లక్ష్యం చేశారని. అన్నారు. 56 బిసి కార్పొరేషన్లను ఏర్పాటు చేశాడు కానీ వాటికి నిధులు విధులు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి కృష్ణమోహన్ , నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ ,చిలకలూరిపేట కన్వీనర్ తాడిపర్తి జయరామిరెడ్డి, పెదకూరపాడు కన్వీనర్ తమ్మ వెంగళరెడ్డి, , నరసరావుపేట కో కన్వీనర్ అంజనారెడ్డి మరియు ఎస్టీ మోర్చా జిల్లా అధ్య క్షులు విజయకుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మేళం మధుబాబు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు రాజనాల రాజీవ్ రెడ్డి, ఒబి సిమోర్చా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గోరంట్ల పిచ్చయ్య ,జిల్లా ఉద్యమ కమిటీ నెంబర్ దడ బడ పుల్లయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది మూలం గురుస్వామి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు అమ్మ జిలాని ,ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ యాదవ్ మరియు ఇతర నాయకులు,కార్యకర్తలు,అభిమానులపాల్గొన్నారు.

# ఏపీలో ఆరోగ్యశ్రీ కొత్త కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

కల్పించనున్నారు.

**ఆరోగ్యశ్రీ రూ 25 లక్షలు**

ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్య శ్రీ పరిమితిపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు ఈ 25 లక్షల వరకు వైద్యం పొందేలా నిర్ణయించారు. ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచారు. ఈ మేరకు కొత్త కార్డులు జారీ చేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అమలు చేస్తున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాలనికి మెరుగులు దిద్దుతూ.. మరింత బలోపేతం చేసేలా మరిన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం తాజాగా జారీ చేయనున్న ఆరోగ్య శ్రీ కార్డుల్లోనూ మార్పులు చేసారు. ఈ కార్డుల జారీతో పాటుగా లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ వినియోగం పై అవగాహక కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.

**కొత్త కార్డుల జారీ**

కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల్లో క్యూఆర్ కోడ్, లబ్ధిదారుని ఫొటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు ఉండేలా డిజైన్ చేసారు. ఎల్రక్టానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుల ఆరోగ్య వివరాలతో ఏబీహెచ్ఏ ఐడీ ఇవ్వనున్నారు. క్యూఆర్ కోడ్‌తో లాగిన్ ద్వారా రోగి చేయించుకునే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, తీసుకుంటున్న వైద్యం, చికిత్సలు, డాక్టర్ సిఫార్సులు, సమీపంలోని ఆసుపత్రులు, ఆ ఆసుపత్రులకు చేరేందుకు గూగుల్ మ్యాప్స్ ద్వారా అనుసంధానమైన మార్గాలు తెలుసుకోవచ్చు . ఆరోగ్యమిత్ర కాంటాక్టు నంబర్లు సైతం తెలుసుకునే వీలు కల్పించారు. రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లకు, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగేలా చేస్తూ..మెరుగైన ఉచిత వైద్యం లభించేందుకు మార్గం సులభతరం అయ్యేలా నిర్ణయించారు.

**ఇంటింటికి సిబ్బంది**

ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం ద్వారా.. లబ్ధిదారులకు దిక్సూచిలా పనిచేసే ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించాలని వార్డు వాలంటీర్లకు ప్రభుత్వం సూచించింది. దాని ద్వారా ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడికి వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలనే సందేహాలన్నింటినీ ప్రతిఇంట్లో నివృత్తి అవుతాయి. ఈ మేరకు ప్రతీ ఇంటికి ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, వలంటీర్లు, మహిళా పోలీసులు, ఎమ్మెల్యేలు వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేసారు. ఆరోగ్య శ్రీ కార్డు ఉంటే రూ 25 లక్షల వైద్యం చేతిలో ఉన్నట్లే. దీని ద్వారా పేదల వైద్యానికి భరోసా ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**పల్నాడు జిల్లాలో**

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు మేరకు ప్రతి ఇంటికి ఆరోగ్యశ్రీ కార్డులు త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రతి ఇంటిలో ఒకరి మొబైల్ లో ఆరోగ్య శ్రీ యాప్ మరియు దిశ యాప్ ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమములో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రవి శంకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ..ఎ.శ్యాం ప్రసాద్, జిల్లా వైద్య శాఖాధికారి డా.బి.రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం డా.వై.యస్.ఆర్. ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందటం ఎలా అనే కరపత్రాన్ని లాంచనంగా ప్రారంభించారు.

## వివా వివిఐటి యువజనోత్సవ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో డిశంబర్ 21, 22 తారీఖులలో జాతీయ స్థాయి యువజనోత్సవం " వివా వివిఐటి 2కె 23–24" నిర్వహించనున్నట్లు వివిఐటి కళాశాల చైర్మన్ వాసి రెడ్డి విద్యాసాగర్ తెలిపారు. విద్యార్థుల మధ్య సామరస్యం మరియు ఐక్యతను ప్రతిబింబించేలా "భిన్నత్వంలో ఏకత్వం (యూనిటి ఇన్ డైవర్సిటి)" నేపధ్యంలో ఈ యువజనోత్సవాన్ని నిర్వహించనున్నారు. స్టూడెంట్ యాక్టివిటి కౌన్సిల్ (శాక్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించు, ఈ వేడుకలో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, నైపుణ్యం, కళాత్మకతను వెలికితీసే విధంగా సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక విభాగాలలో 90 అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ యువజనోత్సవానికి సంభందించిన ప్రచార ప్రతులను విద్యార్థులతో కలసి వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా? వై. మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ ఎకడమిక్స్ డా.ఎ కె. గిరిబాబు, వివా వివిఐటి కన్వీనర్ డా. కె. సత్యనారాయణ, డా.ఎమ్.వై. భానుమూర్తి పాల్గొన్నారు. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ డిసెంబరు 21, 22 తారీఖులలో యువజనోత్సవం, 23వ తారీఖున కళాశాల వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందరిని గౌరవించటం, స్వాగతించటం, ఆర్థిక మరియు సామాజిక సమానత్వాన్ని ఏకత్వాన్ని ప్రతిబింబించే "భిన్నత్వంలో ఏకత్వం" నేపధ్యాన్ని ఈయువజనోత్సవానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. యువత, విద్యార్థులలో సంతోషం, దేశభక్తిని పెంపొందించేలా కార్యక్రమాలను రూపొందించామని వివరించారు. విద్యార్థులు ఈకార్యక్రమములో పాల్గొని ఆనందంగా గడపాలని కోరారు. వివా వివిఐటి కన్వీనర్ డా. కె. సత్యనారాయణ మాట్లాడుతూ యువజనోత్సవంలో పాల్గొను విద్యార్థులు "వివిఐటి గుంటూరు డాట్ నెట్" వెబ్సైట్ నందు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. యువజనోత్సవంలో పాల్గొనే విద్యార్థులకు గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రాంతాల నుండి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసామని తెలిపారు.

## ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని సన్మానించిన యెనుముల

**పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్**

వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 2011లో పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు ఆర్–ఆర్ సెంటర్లు ఏర్పాటు చేసి పట్టాలు ఇవ్వడం జరిగింది.ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేయిస్తానని చెప్పారు.తర్వాత ప్రభుత్వాలు ఎవరూ పట్టించుకోలేదు.వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 లో ముఖ్యమంత్రి అయిన తర్వాత రిజిస్ట్రేషన్లు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం 13-12-2023 జీఓ 586,587 ను పాస్ చేసి12 ఆర్ అండ్ ఆర్ సెంటర్లోని 5376 కుటుంబాలకు భార్య,భర్తలతో కలిపి ఉచితంగా రిజిస్ట్రేషన్ (స్టాంపు డ్యూటీ ప్రభుత్వం భరించే విధంగా)సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించిన ముంపు గ్రామాల ప్రజలు,వైసిపి నాయకులు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అతిరాస–మేర కార్పొరేషన్ డైరెక్టర్ యెనుముల వెంకటేశ్వర్లు,అయ్యప్ప నగర్ మాజీ సర్పంచ్ గొట్టిముక్కల శివారెడ్డి,అయ్యప్ప నగర్ సర్పంచి బండి తిరుపతిరెడ్డి,కొండమోడు ఆర్&ఆర్ సెంటర్ ఇన్చార్జి తోట లక్ష్మయ్య, గొఱ్ఱురి నరసింహారావు,అమరావతి కాశయ్య,దేశెట్టి శ్రీనివాసరావు, తోట ఎలమంద, ఉంగరాల కొండలు, ఆదిమాలం రామాంజనేయులు, బండి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణం

### పాల్గొన్న మంత్రి అంబటి, ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్**

నరసరావుపేట మండలం ఇస్సపాలెం గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణ కార్యక్రమం సోమవారం జరిగింది. దేవాలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన పాలకమండలి అభినందన సభ జరిగింది. సభలో పాల్గొన్న మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందని అన్నారు. నూతనంగా ఎంపిక కాబడిన పాలకమండలి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీకి భారీ షాక్..!!?

(మొదటి పేజీ తరువాయి)

నరసరావుపేట నుంచి టిడిపి తరఫున పోటీ చేసి వైసిపి అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు చేతిలో ఓడిపోయారు. అప్పటినుంచి జిల్లా రాజకీయాల్లో స్తబ్దుగా ఉన్న భయపడి సాంబశివరావు చురుకైన పాత్ర పోషించాలని భావిస్తున్నట్లుగా సమాచారం అందుతుంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ టిడిపిలో చేరటం, సత్తెనపల్లి ఇన్చార్జిగా కన్నా ను ప్రకటించడం లాంటి చర్యలు చక చకా జరిగిపోయాయి. రెండు కత్తులు ఒకే వరలో యి మడ లేవు అన్న సామెతలో భాగంగా రాయపాటి సాంబశివరావు పార్టీ మారే యోచనలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఇటీవల జిల్లా రాజకీయాలలో చోటు చేసుకుంటున్న పరిణామాలు రాయపాటి పార్టీ మారటానికి సన్నాహాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికార పార్టీలో చేరటానికి రంగం సిద్దం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు రాయపాటి శిష్యుడుగా ఉన్న సత్తెనపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి అంబటి రాంబాబు రాయపాటి తో చర్చించినట్లు సమాచారం అందుతోంది. అతి త్వరలో రాయపాటిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లే యోచనలో ఉన్నట్లుగా కూడా తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కమ్మ సామాజిక వర్గానికి చెందిన రాయపాటి సాంబశివరావుకు జిల్లాలోనే ప్రత్యేకమైన క్యాడర్ ఉంది. ఈ నేపథ్యంలో రాయపాటి ఏ భరోసాతో వైసిపిలో చేరనున్నారు అన్న భావన వ్యక్తం అవుతుంది. ఇదే జరిగితే జిల్లాలో టిడిపికి భారీ షాక్ తగిలే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా, జిల్లా రాజకీయాల్లో వైసీపీలోకి రాయపాటి ఫ్యామిలి చేర బోతోందన్న ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరేందుకు సిద్ధమైన రాయపాటి కుటుంబం... గత కొద్దికాలంగా టిడిపిలో స్తబ్దతగా ఉన్న రాయపాటి కుటుంబం.. వైసిపి అధిష్ఠానం రాయపాటి ఫ్యామిలితో చర్చలు జరిపినట్లు సమాచారం.. వారు నర్సరావుపేట ఎంపీ లేదా సత్తెనపల్లి అసెంబ్లీ సీటును అడిగే ఛాన్స్ ఉందని తెలిసింది. అదే జరిగితే రాయపాటి కుమారుడు రంగబాబును బరిలో దింపే అవకాశం లేకపోలేదని చెప్తుకుంటు న్నారు. ఇప్పటికే రాయపాటి సాంబశివరావు, రాయపాటి శ్రీనివాస్, రాయపాటి రంగబాబు, ఇతర కుటుంబ సభ్యులు ఏకతాటిగా వైసీపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. టిడిపిలో జరిగిన పరిణామాలు మమ్మల్ని బాధించినట్లు వారు, తమ అనుచరుల వద్ద పేర్కొన్నట్లు తెలిసింది. పోలవరం ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ లో ఆర్థిక లావాదేవిలలో అన్యాయం జరిగిన తీరు, టిటిడి బోర్డ్ చైర్మన్ ఇస్తా అని ఇవ్వకపోవడం, 2019 లో సీట్ విషయంలో చిన్నచూపు చూడటం, ఆఖరి నిమిషం వరకు సీట్ ఇవ్వకుండా హైడ్రామా నడపడం, అన్నిటికంటే ముఖ్యంగా రాయపాటి బద్ద శత్రువు అయిన కన్నా లక్ష్మీనారాయణను పార్టీలో చేర్చుకోవడం, వారు కోరిన సత్తెనపల్లి అసెంబ్లీ సీట్ కావాలని కన్నా కు ఇవ్వడం లాంటి పరిణామాలు తమను ఎంతగానో బాధించాయని రాయపాటి కుటుంబం తమ అనుచరులకు తెలిపినట్లు సమాచారం. "కన్నా" ను చేర్చుకునేటప్పుడు కనీసం మాట మాత్రం చెప్పకుండా తమను అవమానపరిచారని రాయపాటి సాంబశివరావు ఆవేదన చెందినట్లు సమాచారం. "కన్నా" నాకంటే చంద్రబాబుని , కమ్మ కులాన్ని ఎక్కువ గా అవమానపరిచాడని అలాంటి వాడిని పార్టీలో చేర్చుకొని, మేము అడిగిన సీట్ ఇవ్వడం మమ్మల్ని అవమానపరచడం కాదా...!? మేము చేసిన తప్పు ఏంటి...!? "కన్నా" చేసిన మంచి ఏంటని కొంత మంది అనుచరుల వద్ద ఆవేదన చెందిన రాయపాటి సాంబశివరావు. కమ్మ కులాన్ని హింసించి వేదించి, చంద్రబాబు ని పర్సనల్ గా కుటుంభాన్ని కూడా ఇష్టానుసారంగా మాట్లాడిన "కన్నా" ను పార్టీలో చేర్చుకోవడం చాలా దారుణం అని తోటి అనుయాయులతో రాయపా టి సాంబశివరావు అన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలను బట్టి చూస్తే టిడిపికి ఉమ్మడి గుంటూరు జిల్లాలో భారీ షాక్ తగలనుందా...!? అన్న అనుమానాలు రేకెత్తించగా మానవు. ఏదేమైనాప్పటికీ రాయపాటి కుటుంబ రాజకీయ భవిష్యత్తు ఏమలుపు తిరగనుందో వేచి చూద్దాం..

# ఆకలి వేస్తే... చావనైనా చస్తాను.. గడ్డి మాత్రం తినను

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలోని స్థానిక నేతల సహాయ సహకారాలతో అప్పటి తెలుగుదేశం పార్టీపై పోరాటం చేశామన్నారు. దీనిని గమనించిన గురజాల నియోజకవర్గం ప్రజలు 28 వేల మెజారిటీతో గెలిపించి తమ గుండెల్లో పెట్టుకున్నారన్నారు. గురజాల నియోజకవర్గాన్ని నేను అభివృద్ధి చేశాను అన్న దానికి ప్రత్యక్ష నిదర్శనమే జగనన్న సర్వే రిపోర్ట్ అన్నారు. గురజాలలో ప్రస్తుతం మళ్ళీ ఎమ్మెల్యే గా గెలవడానికి 61% ఉంది అంటూ గ్రాఫ్ లెక్కను చూపించారు.అదేవిధంగా హైకమాండ్ రిపోర్ట్‌లో ఎక్కడ కూడా నా పై అవినీతి ఆరోపణలు లేవన్న విషయంపై కూడా ఎమ్మెల్యే కాసు రిపోర్ట్ చూపించారు. ఇదిలా ఉండగా, మైనింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరు పర్మిషన్లు తీసుకొనే మైనింగ్ చేసుకుంటున్నారు. ఎక్కడైనా అక్రమంగా మైనింగ్ చేస్తే బహిరంగగానే చెప్పొచ్చు అని ప్రతిపక్షాల వారికి తెలియజేయాలని సూచించాను.నాపై అవినీతి ఆరోపణలు చేస్తే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. 2019 ఎన్నికలలో మనం గెలిచినా తరువాత పార్టీ కి కష్ట కాలంలో నడిచిన వారికే పార్టీ పదవుల బాధ్యత ఇవ్వడం జరిగిందన్నారు. కాగా, 2014లో వైసిపి జెండా పట్టాలంటే భయపడి పోయిన రోజుల నుండి మేము వైసీపీ అని చెప్పుకునే ధైర్యాన్నిచ్చామన్నారు. 2019తరువాత మున్సిపాలిటీ ఎన్నికలలో ఏకగ్రీవం చేసుకునే స్థాయికి నియోజకవర్గంలో వైసిపి పార్టీ ని బలోపేతం చేసుకున్నామన్నారు. పార్టీ నామిటెడ్ పదవులు సొంత వారికి ఇచ్చుకోవడం,డబ్బుల కోసం ఇచ్చుకునే సంస్కృతి నాది కాదు అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులు మైనార్టీ, %ాజ%, బీసీ లకు ఇచ్చి వారికి రాజకీయాల్లో పెద్దపీట వేశామన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్నా అభివృద్ధినే లెక్కలతో కాకుండా నా గెలుపుకు ఉన్న లెక్కల గ్రాఫ్‌ను ప్రజలకు తెలియజేస్తున్నానన్నారు. రానున్న ఎన్నికలలో గురజాలలో గెలుపు జెండా ఎగురవేసి మరో పదిహేన్నేళ్లు ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి గారిని బలపరుస్తా మన్నారు. స్థానిక సంస్థల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించమన్నారు. ఓసి సీట్లలో కూడా బీసీలకు భాగం కల్పించిన ఘనత గురజాల నియోజకవర్గానికే దక్కింది అన్నారు. ఈ విషయంలో ఎక్కడ డిబేట్ పెట్టినా నిరూపిస్తా మన్నారు. ఎవరిని ఎక్కడా విస్మరించలేదన్నారు. నా దగ్గర కూడా కొన్ని మైనస్ పాయింట్లు ఉన్నాయి. కాసు మహేష్ రెడ్డి అందరితో సుదీర్ఘంగా మాట్లాడదన్న విమర్శలు ఉన్నాయి. నియోజకవర్గ సమస్యలు అందరివి తెలుసుకునే క్రమంలో సమయం లేక అందరితో మాట్లాడటం కుదరలేదు. దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములమే అన్న విషయం మర్చిపోకూడదు అన్నారు. పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నామన్నారు. ఇప్పటికే నియోజక వర్గాన్ని రూ.3471 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో గురజాలకు అగ్రికల్చర్ కాలేజీ, డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల లను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పల్నాడు ప్రాంతాన్ని హబ్ గా మార్చడమే కాకుండా, పరిశ్రమల హబ్ గా కూడా మార్చడానికి కృషి చేస్తున్నామన్నారు. సీటు కోసం ఎవరైనా ప్రయత్నించవచ్చు తప్పులేదు.. నేను, జంగా కృష్ణమూర్తి గారే కాదు.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థాయి నేతలు చాలామంది ఉన్నారు. ఎవరికి సీటు ఇస్తే గురజాల లలో విజయం సాధిస్తారో వారికి అధిష్టానం సీట్ ఇస్తుందన్నారు. సీటు ఎవరికి ఇచ్చినా.. గెలుపు కోసం అందరం కలిసి పని చేయాల్సిందేనని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా,గురజాల నుండి వెళ్ళవలసి వస్తే చరిత్ర సృష్టించే వెళ్తాను అని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పునరుద్ఘాటించారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గంలోని గురజాల దాచేపల్లి పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జడ్పిటిసిలు నియోజకవర్గంలోని సర్పంచులు, మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సౌకర్యాలతో పల్లెల్లో పారిశ్రామిక ప్రగతి

**సబ్ స్టేషన్ నిర్మాణంతో నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం◆ రూ.3 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి అంబటి**





సత్తెనపల్లి రూరల్, మేజర్న్యూస్: సబ్ స్టేషన్ నిర్మాణంతో కొమెరపూడి గ్రామానికి త్రీఫేస్ తో కూడిన నిరంతర, నాణ్యమైన విద్యుత్ సదుపా యం మెరుగుపడుతుందని తద్వారా పారిశ్రామిక ప్రగతి మెరుగుపడేందుకు దోహదపడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం గ్రామములో రూ. మూడు కోట్ల నిధులతో నిర్మించిన సబ్ స్టేషన్ నిర్మాణాన్ని ఆయన ఏపీ సిపిడి సిఎల్ సి ఎం డి పద్మ జనార్ధన్ రెడ్డి ,ఎస్ సీ మురళీకృష్ణ యాదవ్ స్థానిక ప్రజా ప్రతిథులు నాయకులతో కలిసి ప్రారంభించారు . బిపిసిఎల్ యాజమాన్యం అందించిన సి ఎస్ ఆర్ నిధులు రూ 45 లక్షలతో ఎస్సీ కాలనీలో సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పారదర్శక సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు కూడా ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు.. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా అవసరతను బట్టి నిధులు సమకూర్చుతున్నామని వివరించారు. గ్రామాలలో సామాజిక భవ నిర్మాణాలకి కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత నిధులు సమకూర్చుకుంటున్నామన్నారు. బిపిసిఎల్ వారి సౌజన్యంతో రూ. 45 లక్షలతో కొమెరపూడిలో సామాజిక భవనం నిర్మిస్తామని వివరించారు. రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు . రూరల్ మండలం పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు , పూర్వా శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి , నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, ఎంపీపీ షేక్ జై బూన్ బి, జెడ్పిటిసి సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, పలువురు నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పిఆర్ , విద్యుత్ శాఖ ఇంజనీర్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు

## సర్వ మానవాళికి శాంతిని ప్రసాదించడానికే క్రీస్తు జననం: మల్లెల రాజేష్ నాయుడు



నాదెండ్ల, మేజర్న్యూస్: సర్వమానవాళికి శాంతిని ప్రసాదించడానికి యేసు ప్రభువు భూమిమీదకు వచ్చారని... ప్రజలంతా ఐకమత్యం పెంపొందించు కోవడమే కాక సోదర భావం, ప్రేమను కలిగి సమాజాభివృద్ధిని సాధించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. నాదెండ్ల మండలం తూబాడు గ్రామంలో ఎంపీపీ తలతోటి రాణి, రత్తయ్య దంపతుల ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లెల రాజేష్ నాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి క్రిస్మస్ కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ.... కులమతాలకు అతీతంగా ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ముందుగా క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాదెండ్ల జడ్పీటీసీ సభ్యులు కాట్రగడ్డ మస్తాన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి, సీనియర్ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పంగులూరి వెంగళ రాయుడు, గద్దె కోటయ్య, ఉడతా శ్రీనివాసరావు, ఉడతా వెంకటేశ్వర్లు, సీతారామిరెడ్డి, అల్లడి రవికుమార్ , పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

## పెన్షనర్లకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి-పెన్షనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లోని పెన్షనర్ల తో పాటు ఉద్యోగులు అందరికీ ఇప్పటివరకు రావాల్సిన అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పల్నాడు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పూజల హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. మాచర్ల పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ హాల్లో సోమవారం జరిగిన పెన్షనర్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ పెన్షనర్లకు రావలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లిస్తే ముసలితనంలో వారికి ఎంతో మేలు చేసిన వారవుతారని అన్నారు. సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షు లు నంద నరసింహయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ పెన్షనర్లకు ఆరోగ్య సమస్యలన్నింటినీ ఈహెచ్ఎస్ కార్డు ద్వారా నయం చేసే విధంగా ఆసుపత్రులకు తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఉపఖజానాధికారి రామానాయక్ మాట్లాడుతూ పెన్షనర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి సమస్యలన్నిటిని సానుకూలంగా సకాలంలో పరిష్కరింప చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా 75 సంవత్సరముల వయస్సు పూర్తి చేసుకున్న పెన్షనర్లని అసోసియేషన్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మరెడ్డి, రామనాధ శర్మ, ప్రధాన కార్యదర్శి ఫ్రాంక్లిన్, జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్ణారావు, ట్రెజరర్ గాలిబ్ తో పాటు చంద్రయ్య, పాంరెడ్డి, నాగేశ్వరరావు, హరినాథ్, రాజ్యలక్ష్మి, సుబ్బారావు, చైతన్య గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బాలాజీ, మాబు, పోట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు పెద మక్కెన విద్యార్థి ఎంపిక



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: జాతీయస్థాయి హాకీ పోటీలకు సత్తెనపల్లి మండలం పెద మక్కెన గ్రామానికి చెందిన విద్యార్థి మట్టుపల్లి రిషి ఎంపికయ్యారు. ఈనెల 13 నుంచి 16 వరకు నక్కపల్లి మండలం అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్- 19 హాకీ పోటీలలో రాణించి... పంజాబ్ లోని జలంధర్ లో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన మట్టుపల్లి రిషి, జనవరి నెలలో జరిగే హాకీ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకట్రావు తెలిపారు. జాతీయస్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు పిడి అనిల్ దత్త, గ్రామ పెద్దలు, పలువురు అభినందనలు తెలియజేశారు.

## యువగళం ముగింపు సభలో డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్



గురజాల, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర నేటితో ముగియనున్న సందర్భంగా గాజువాక నియోజకవర్గంలో నారా లోకేష్ ను, నారా భువనేశ్వరి ని తెలుగుదేశం పార్టీ గురజాల నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపి అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు.

## త్వరలో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ



నరసరావుపేట, మేజర్న్యూస్: మెగా ఆరోగ్యశ్రీ అవేర్నెస్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా లింగంగుంట్ల గ్రామ సచివాలయంలో సోమవారం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ఈవోపీఆర్డి కేవీ. శివప్రసాద్ పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో అతిపెద్ద మైలు రాయి కాబోతుందన్నారు.. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కింద 25 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రభుత్వం అందించబడుతుందన్నారు.. స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను త్వరలో పంపిణీ చేయడం జరిగుతుందని తెలిపారు.. ఈ సందర్భంగా తాడేపల్లి క్యాంప్ ఆఫీసు నుంచి ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి సందేశాన్ని వీక్షించారు. బ్రోచర్లను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది -మనోహర్ రెడ్డి, వినీత, కోటేశ్వరి, గోవర్ధన్ రెడ్డి, శ్రీలక్ష్మి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మణ దత్తు విగ్రహావిష్కరణ



మాచర్ల టౌన్, మేజర్న్యూస్: కెసిపి సంస్థల ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ స్వర్గీయ డా: వెలగపూడి లక్ష్మణ్ దత్తు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ అవణలో సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెసిపి సంస్థల ఛైర్పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డా: వెలగపూడి ఇందిరాదత్తు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలగపూడి లక్ష్మణ్ దత్తు జ్ఞాపకార్థం ఫ్యాక్టరీలో 20 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసిన 70 మంది ఉద్యోగులకు ఒక్కొక్కరికి 3 సెంట్లు ఇండ్ల స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పట్టాలను ఇందిరాదత్తు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా ఇందిరాదత్తు మాట్లాడుతూ మొదటినుండి సంస్థలో పనిచేసే కార్మికులందరూ సంస్థ మనందరిదని భావించి సమిష్టిగా సంస్థ అభివృద్ధికి కృషి చేశారని, ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించ వలసినదిగా కోరారు. జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కవితా దత్తు మాట్లాడుతూ లక్ష్మణ దత్తు కార్మికుల సంబందాలకు పెద్దపీట వేశారని వారి పేరుమీదగా కార్మికులకు ఇండ్ల స్థళాలు పంపిణీ చేయుడం సంతోషంగా ఉందని అన్నారు. కెసిపి సంస్థల డైరెక్టర్ చిట్టూరి రవికుమార్ మాట్లాడుతూ యాజమాన్యం కార్మికుల మధ్య ఉన్న ప్రేమానురాగాలు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ మనమందరము లక్ష్మణ దత్తు వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశాయాలను కొనసాగిస్తూ సంస్థ అబివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ అన్నిడిపార్టుల ముఖ్య అధికారులు (హెచ్.ఒ.డిలు), యూనియన్ నాయకులు, సమస్దితి కోఆర్డినేటర్ సమస్దితి మహిలామండలి సభ్యులు, ఫ్యాక్టరీలో పనిచేయు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

# యువగళం చరిత్రలో నిలిచిపోయే ఒక ఘట్టం

## జైత్రయాత్రగా సాగిన యువ గళం పాదయాత్ర కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్‌న్యూస్: యువ గళం యాత్ర ముగింపును పురస్కరించుకొని నిర్వహిస్తున్న యువగలం- నవ శకం బహిరంగ సభను ఉద్దేశించి పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని,భరోసా ఇచ్చేందుకు యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ,జైత్రయాత్రగా విజయవంతమైందన్నారు. ఈ ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీవరద రాజస్వామి పాదాల చెంత నుంచి ప్రారంభమైన, యువగళం పాదయాత్ర 5కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగిందన్నారు.

రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాలలో 97అసెంబ్లీ నియోజక వర్గాలు, 232 మండలాల /మున్సిపాలిటీలు, 2028 గ్రామాలు మీదుగా 226రోజులు, 3132 కిలో మీటర్ల మేర పాదయాత్ర సాగిందన్నారు. ఈ యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నో అవాంతరాలు అవరోధరాలు, ఎదురైన ప్పటికీ, వెను తిరగకుండా ముందుకు పాదయాత్ర కొనసాగింది అన్నారు. యువగళం పాదయాత్రకి వస్తున్న ప్రజా స్పందనతో అధికార పార్టీలో వణుకు మొదలై నారా లోకేష్ వాహనం, మాట్లాడే మైకు, స్టూల్ లాగేసుకున్నప్ప టికీ ఎక్కడ వెనకడుగు వేయకుండా ముందుకు సాగారని అన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత ఒకపక్క, బయటికెళ్తే తిరిగి వస్తామనే నమ్మకం లేని మహిళలు, మరో ప్రక్క ఉపాధి లేక అల్లాడుతున్న పేదలు, రైతులు ఇలా అన్ని వర్గాల వారికి నేనున్నానని భరోసానిస్తూ కొనసాగిన జైత్రయాత్ర నేటితో ముగిసిందని అన్నారు. ఇదే ఉత్సాహంతో (20వ తేదీ బుధవారం) "యువగళం - నవశకం" పేరుతో తలపెట్టిన భారీ బహిరంగ సభ ద్వారా ఎన్నికల శంఖారావం పూరిస్తు న్నారని, ఇది చరిత్రలో నిలిచిపోయే ఒక ఘట్టం అని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఈ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ముఖ్యమంత్రి జగన్ రైతు పక్షపాతి

### ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు 80% సబ్సిడీపై శనగ విత్తనాలు పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు నరుకుళ్లపాడు సొసైటీ వద్ద రైతులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 3040 మంది రైతులకు 8737 ఎకరాల పంట నష్టపోయిందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. అమరావతి మండలంలో దెబ్బతిన్న3182 ఎకరాలలో 1208 మంది రైతులకు1025 క్వింటాల శనగ విత్తనాలు 80 శాతం సబ్సిడీపై పంపిణీ చేశారు. వీటి ఖరీదు 91 లక్షల 95వేలు కాగా 73 లక్షల 56వేలు సబ్సిడీ ఇవ్వడం అయినదని (80%), పంట నష్టం జరిగిన పది రోజుల్లోనే 80% సబ్సిడీపై విత్తనాలు ఇవ్వడంపై రైతులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతుల పక్షపాతేనని రైతుల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని నంబూరు శంకరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## 20న విజయనగరం జిల్లలో బహిరంగ సభకు తరలిరండి

### నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 20న విజయనగరం జిల్లా పోలేపల్లి వద్ద జరిగే బహిరంగ సభకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా భారీగా కార్యకర్తల అభిమానులు తరలిరావాలని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పిలుపునిచ్చారు.సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్,యూనిట్ ఇన్చార్జిలతో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. 226 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర ప్రజాగళమై పాదయాత్ర సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్ ఇంఛార్జీలతో పాటు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరంలో 400 మందికి వైద్య సేవలు



నరసరావుపేట మేజర్‌న్యూస్: రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో డాక్టర్ గుజ్జుల వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వంచారు. వైద్య శిబిరంలో సుమారు 400 మంది వైద్య సేవలు పొందారు. విప్పర్ల, రెడ్డిపాలెం, మర్రిచెట్టుపాలెం దాసరిపాలెం, కుంకలగుంట, కొత్తపల్లి చుట్టుపక్కల గ్రామల నుంచి వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన వారికి వారి యొక్క సమస్యలు వైద్యులకు తెలపగా అనంతరం వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం ఈ యొక్క వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రెడ్డిపాలెం గ్రామస్థుడు మతాశ్రీ హాస్పిటల్ జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ గుజ్జుల వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన గ్రామానికి తాను నిర్వహించే వృత్తి భాగంగా నా గ్రామ చుట్టుపక్కల ఉన్నటువంటి పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆలోచనతో ఈరోజు ఈ యొక్క మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ యొక్క వైద్య శిబిరనికి చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారుగా 400మంది పైగా వచ్చారని వచ్చినటువంటి వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని తెలిపారు. అనంతరం కొంతమందికి లాప్రోస్కోపిక్ ఆపరేషన్ చేయవలసిన వారిని గుర్తించి వారికి కూడా మాతా శ్రీహాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు చేసి వారిని క్షేమంగా ఇంటికి పంపిచే వరకు బాధ్యత తమదే అని తెలిపారు. ఈ యొక్క ఉచిత మెగా వైద్య శిబిరానికి గ్రామంలో తోడ్పాటు అందించిన పెద్దలకు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అదే విధంగా ఈ యొక్క శిబిరానికి నాతో పాటు నాతోటి వైద్యులు నేను అడగగానే వచ్చింది వైద్యసేవలు అందించిన డాక్టర్స్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాతాశ్రీ హాస్పిటల్ జనరల్ వైద్య నిపుణులు గుజ్జుల వెంకట కృష్ణారెడ్డి, మాతాశ్రీ హాస్పిటల్ వైద్యులు డా' పి రామచంద్రారెడ్డి, ఏషియన్ హాస్పిటల్ వైద్యులు డా' పి, వంశీనాథ్ రెడ్డి, స్కందన నేత్రాలయం కంటి వైద్యులు డాక్టర్ ఫణీంద్ర రెడ్డి, శృతి స్కిన్ క్లినిక్ వైద్యులు డా' కె.శృతి, వెన్నెల హాస్పిటల్ వైద్యులు డా' లంక ప్రత్యూష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వైసిపి ప్రభుత్వం

### జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు



రెంటచింతల మేజర్‌న్యూస్: మహాజన సోషలిస్టు పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య దీవెన వసతి దీవెన పేరుతో విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం భారత రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పించి ప్రభుత్వ కాలేజీ ల్లో ఫిజులు ప్రభుత్వంమే భరించి చదివించాలని చెబుతుంది కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాదేవేన వసతి దీవెన పథకాలు కారణంగా ముందే కాలేజీ లు ఫీజు వసూలు చేస్తున్నారు.

తల్లితండ్రులు ఎన్నో బాధలు పడి ఫీజ్ కడుతున్నారు. తీరా ప్రభుత్వం విద్య సం, పూర్తి ఐనప్పటికీ ఇంతవరకు విద్యార్థులకు వారి తల్లుల ఖాతాలకు ఇంతవరకు ఫిజు డబ్బులు జమ చేయలేదు ,ప్రభుత్వం ప్రభుత్వ కాలేజిలకు ఫిజు రియంబెర్స్మెంట్ వర్తింపజేస్తే బాగాఉంటుంది. పేద విద్యార్థులకు మేలు చేసిన వారు అవుతారు. లేదంటే పేద విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసం, వెంటనే ముఖ్యమంత్రి విద్య, వసతి, దీవెన డబ్బులు విడుదల చేయాలని లేని పక్షంలో మహాజన నేత మందకృష్ణమాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అను బంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేయాల్సి ఉంటుంది

## బీసీలను మోసగిస్తున్న వైఎస్సార్ ప్రభుత్వం: ఆదిముల గురుస్వామి



నాదెండ్ల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి, నాయకత్వంలో పల్నాడు జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు గురుస్వామి. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబు ఆదేశానుసారం, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పాలనపై బీసీల ర్యాలీ, మరియు నిరసన కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ కి వినతి పత్రం అందజేసారు. అనంతరం ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్య పూరితంగా ఉన్నదన్నారు. సంక్షేమ పథకాల అమలులోనూ వివక్ష చూపిస్తూ బీసీ లను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారన్నారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు, సామాజిక న్యాయం కేవలం ఒక్క భారతీయ జనతా పార్టీ తో మాత్రమే సాధ్యం అని, అందుకే రాష్ట్రం లో కూడా బీసీ లు భాజపా వైపు మొగ్గు చూపుతున్నారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓబీసీ మోర్చా జిల్లా మాజీఅధ్యక్షులు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచి ప్రజలను నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి కృష్ణమోహన్, నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ, చిలకలూరిపేట కన్వీనర్ తాడిపర్తి జయరామిరెడ్డి, పెదకూరపాడు కన్వీనర్ తమ్మ వెంగళరెడ్డి, నరసరావుపేట కో కన్వీనర్ అంజనారెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు విజయకుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మేళం మధుబాబు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు రాజనాల రాజీవ్ రెడ్డి, ఒబిసిమోర్చా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గోరంట్ల పిచ్చయ్య ,జిల్లా ఉద్యమ కమిటీ నెంబర్ దడ బడ పుల్లయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు అమ్మ జిలాని ,ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ యాదవ్ , వీరంకి వీరబాబు, మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా ఎమ్మా ర్పీఎస్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులుగా దొప్పలపూడి పాలు (సిరి), మండల అధ్యక్షురాలు వడ్లమూడి కోటేశ్వరి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మేస్ పి జిల్లా కార్యదర్శి మాతంగి సత్యానంధం,నియోజవర్గ ఇన్చార్జ్ మీసాల బాబు, గౌరవాధ్యక్షులు రామ ఇజ్రాయిల్,దాచేపల్లి ఎంఎస్పి మండల అధ్యక్షులు జెడ్డా బాబు,మాచవరం మండలం ఎంఎస్పి ఇన్చార్జి మంగళంపల్లి లాజరు పాల్గొన్నారు.

## ఎం.వి.రత్నారెడ్డిని కలిసిన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.వి. రత్నా రెడ్డిని నియోజకవర్గ ఇన్ ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు రత్నా రెడ్డి కి శాలువా కప్పి సత్కరించారు నాడు మంత్రి రజినీ గెలుపులో కీలక పాత్ర వహించిన మున్నంగి రత్న రెడ్డి రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చిలకలూరిపేట వైసీపీని గెలిపించాలని రాజేష్ నాయుడు అన్నారు. అదేవిధంగా రత్నా రెడ్డి, రాజేష్ నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, బీసీ సెల్ అధ్యక్షులు గుంజి వీరాంజనేయులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## శివనాగేంద్ర స్వామి పుట్ట వద్ద సుబ్రమణ్య స్రష్ఠి ప్రత్యేక పూజలు



నాదెండ్ల, మేజర్‌న్యూస్:నాదెండ్ల మండలం గణం వరంలోని శివనాగేంద్ర స్వామి పుట్ట వద్ద సోమవారం సుబ్రమణ్య స్రష్టి పర్వదిన కార్యక్రమం జరిగింది. వుదయం నుండే భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధి సుధాకర్ మాట్లాడుతూ మార్గశిర మాసంలో వచ్చే తొలి పండుగ సుబ్రమణ్య స్రస్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఆదరణ ప్రార్ధనలో జాన్ సైదాలి



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: పసుమర్రు గ్రామంలో ఇటీవల మరణించిన కోట సుదర్శనం ఆదరణ కూడిక కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పాల్గొని నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాలాది సుబ్బారావు , బివి రెడ్డి , సుదర్శనం ,అరుణ్ బాబు , సుబ్బు , రఫీ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుంచి మా భూములు కాపాడండి



నరసరావుపేట,మేజర్‌న్యూస్: ఆక్రమణ దారుల నుంచి మా తమ భూములు కాపాడాలని కోరుతూ నరసరావుపేట క్రిస్టియన్ పాలెం వాసులు సోమ వారం ఆర్డిఓ షేశిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితుల పక్షాన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఉన్నారు. బాధిత ఎస్సీ మహిళలు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేశామని,మెంబర్ షిప్ కూడా వైసీపీలో ఉందన్నారు.కానీ ఓట్లేసి గెలిపించిన ఎమ్మెల్యేనే మా భూములు లాక్కుని, ఇల్లు కూలగొడుతుంటే ఎవరికి గోడు చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జేసీబీలతో ఇళ్లు కూల్చేసి,స్థలాలు చదును చేశారన్నారు. ఎమ్మెల్యే అనుచరులు అక్కడే టెంట్లు వేసుకుని మద్యం తాగుతూ ఎవరైనా అటు గా వస్తే చంపుతామని బెదిరిస్తున్నారని పేర్కొ న్నారు. తమకి తమ భూములకి రక్షణ కల్పించాలని కోరారు. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పరి శీలించి మా భూములు మాకు ఇప్పించాలని కోరా రు. డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడు తూ పట్టణంలోని 4,5వ వార్డులోని క్రిస్టియన్ పాలెం,పలు ప్రాం తాల్లో పేదలు దశా బ్దాలుగా గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే ఎమ్మెల్యే అనుచరులు వాటిని కూల్చేయడం దుర్మార్గమ న్నారు. అనుచరుల్ని రెచ్చగొట్టి,భూముల్ని ఆక్రమిం చుకోమని చెప్పడాన్ని మించిన దుర్మార్గం ఇంకే ముంటుందని ప్రశ్నించారు.గతంలో అధికా రులు పట్టాలిచ్చినా,ప్రభుత్వ భూములు అంటూ ఎమ్మెల్యే అనుచరులు ఆక్రమించుకుని, వాటిని అమ్ముకో వాలని చూస్తున్నారన్నారు .క్రిస్టియన్ పాలెం సమీ పంలో పేదలు గుడిసెలు వేసుకున్న 22 సెంట్లతో పాటుగా పక్కనే ఉన్న నాలుగున్నర ఎకరాలను కూడా ఆక్రమించుకుం టున్నార న్నారు. అధికా రులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమ ణలను గుర్తించి,పేదలకు న్యాయం చేయాల న్నారు.నాలుగున్నరేళ్లలో ఎమ్మెల్యే దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూము లు ఆక్రమించు కుని, వాటిని ఎకరా రూ.5 కోట్ల చొప్పున అమ్ముకు న్నార న్నారు.పేదల జీవితాలను రోడ్డున పడేసే లా వ్యవ హరిస్తే తిరగబడతాం, అవస రమైతే తరిమి కొడతా మన్నారు.పేదల బతుకులతో ఆడుకోవాల నుకుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేల్పుల సిం హాద్రి యాదవ్,మొండితోక రామా రావు,కొల్లి వెం కటేశ్వర్లు, క్రిస్టియన్ పాలెం వాసులు ఉన్నారు.

# వివిధ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్స్ విడుదల చేయాలి: ఏఐవైఎఫ్ సుభాని



నాదెండ్ల, మేజర్‌న్యూస్: గ్రూప్-1,2 పోస్టు అభ్యర్థులకు వయో పరిమితి 44 ఏళ్ళకు పెంచాలని, మెగా డిఎస్సి నిర్వహి ంచాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి రెండు లక్షల 30 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఏఐ వైఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు సాయి, యూత్ కాంగ్రెస్ నాయకులు భవాని వెంకటేష్ కోరారు. ఈ మేరకు జిల్లా రెవిన్యూ అధి కారికి సోమవారం వినతి పత్రం అందజే శారు. ఈ సందర్బంగా వారు పాత్రికే యులతో మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకట నను తాము స్వాగతిస్తున్నామని, అయితే అభ్యర్థుల వయోపరిమితి మించిపోతున్నం దున ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ లో వయోపరిమితుని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని కోరారు. కేవలం ఎన్నికల ప్రచారం కోసం కాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని, ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో భర్తీ చేస్తున్న అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ నియమామకాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా రోస్టర్ పద్ధతి ప్రకారం భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సుభాని, రాజశేఖరరెడ్డి, శివ తదితరులు తదితరులున్నారు.

## మట్టి ఖర్చులకు జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట పట్టణం లోని 9వ వార్డు పరిధిలోని అయోషా మసీదు ఎదురు వీధిలో నివాసం ఉంటున్న షేక్ రహీమ్ (68) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. వీరి అకాల మృతిపట్ల జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ ఛైర్మెన్ జాన్ సైదా ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. జాన్ సైదా ఆదేశాలతో మట్టి ఖర్చుల నిమిత్తం జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ సభ్యుల రహీమ్ నివాస గృహానికి వెళ్లి అక్కడ ఉంచిన ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఏ సహాయం కావాలన్నా జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు అబ్దుల్ రౌఫ్. జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ సభ్యులు కరిం .మోషే.దిల్ సే ఫౌండేషన్ బుజ్జి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## 21 , 22 తేదీల్లో అంతర్ కళాశాలల మహిళల ఖో-ఖో పోటీలు

నరసరావుపేట,మేజర్‌న్యూస్: ఈనెల 21 , 22వ తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల మహిళల ఖో-ఖో పోటీలు నరసరావుపేట మండలం కేసనపల్లి లో ఉన్న మేదరమెట్ల అంజమ్మ మస్తాన్ రావు ఫార్మసీ కళాశాలలో జరగనున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు శేషగిరిరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. గుం టూరు ప్రకాశం జిల్లాల నుంచి సుమారు 12 టీము లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని ఎంపిక అయిన విద్యార్థులు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరపున సెంట్రల్ యూనివర్సి టీ తమిళనాడులో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



నరసరావుపేట,మేజర్‌న్యూస్: నరసరావుపేట పట్టణంలోని 32 వార్డులో మాజీ కౌన్సిలర్ షేక్ అబ్దుల్ గఫర్ ఆధ్వర్యంలో మూడు బావుల సెంటర్ నుండి "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రానిక పైసా ప్రయోజనం కూడా కలగలేదు అన్నారు.కానీ,వేల కోట్ల విలువైన ప్రజా సంపదను కొల్లగొ ట్టారన్నారని పేర్కొన్నారు.హామీలివ్వడమే తప్పు.. అమలుతో మాకు సంబంధం లేదు అన్నట్లు వ్యవహరించారని విమర్శించారు.వేలాది హామీలిచ్చి ఒక్క హామీని కూడా పక్కాగా అమలు చేయని దుర్మార్గ పాలన పై దండయాత్ర చేసి పసుపు దండు బలమేంటో చూపిద్దామన్నారు.నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి దోచుకోవడం,దాచుకోవడం తప్ప ప్రజల సమస్యల పై స్పందించాలనే కనీస ఆలోచన లేకుండా పోయిందని ధ్వజమెత్తారు.దగా చేసిన ప్రభుత్వం పై దండయాత్ర చేద్దాం,మరో వంద రోజుల్లో ప్రజాప్రభుత్వం రాబోతోందని అన్నారు.ప్రజలంతా సంతోషంగా ఉండేందుకు మనమంతా మనవంతు తోడ్పాటు అందిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ ఫోటో స్టూడియో లో చోరి




నూజెండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో గల శ్రీ రాధిక డిజిటల్ ఫోటో స్టూడియో లో చోరి జరిగినట్లు స్టూడి యో నిర్వాహకుడు పి శ్రీనివాస రావు తెలిపారు. శ్రీనివాసరావు తెలిపిన వివ రాలు ప్రకారం గత 20 సంవత్స రాల నుండి స్టూడియో నడుపుతు న్నానని ఎప్పటిలాగే శనివారము సాయంత్రం 6 గంటల వరకు షాపులో ఉన్నానని తరువాత తాళం వేసి స్వగ్రహమైన రవ్వ వరం వెళ్లానని మరుసటి రోజు ఆదివారం కావడంతో షాప్ కు రాలేదని అదే రోజు సాయంత్రం 6 గంటల సమయంలో ఎదురు షాప్ అతను ఫోన్ చేసి చెప్పడంతో అక్కడికి వెళ్లి చూడగా దొంగతనం జరిగినట్లు నిర్ధారించుకున్నట్లు తెలిపారు. రాత్రి12 గంటల లోపు ఈ చోరీ జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. డి 90 కెమెరా ఒకటి 2500 నగదు దొంగిలించినట్లు తెలిపారు.




# విద్య, ఉద్యోగ సమాచారం



**సెంట్రల్ యూనివర్సిటీస్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్ 2023**

దేశ వ్యాప్తంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీల్లో రెగ్యులర్, పర్మనెంట్ ప్రాతిపదికన.. పలు ఉద్యోగాల భర్తీకి ఉద్దేశించిన సెంట్రల్ యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్ 2023 నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద సెంట్రల్ యూనివర్సిటీల్లోని నాన్ టీచింగ్ నియామకాలు చేపట్టనున్నారు. సెంట్రల్ యూనివర్సిటీస్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్-2023 ఆధారంగా మొత్తం 150 పోస్టులను భర్తీ చేయనున్నారు. న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) లో జూనియర్ అసిస్టెంట్-కమ్ టైపిస్ట్-50 పోస్టులు, స్టెనోగ్రాఫర్- 52 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మోతిహారి (బీహార్)లోని మహాత్మా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీలో 48 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

సంబంధిత పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు పోస్టును బట్టి పదో తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణత పొంది ఉండాలి. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంజీసీయూ/ ఇగ్నోలలో ఆన్‌లైన్ దరఖాస్తులకు డిసెంబర్ 21, 2023 చివరి తేదీగా నిర్ణయించారు. దరఖాస్తు సమయంలో జనరల్/ఓబీసీ అభ్యర్థులు రూ.1000, ఎస్సీ/ఎస్టీ/ఈడబ్ల్యూఎస్/మహిళా అభ్యర్థులు రూ.600 రిజిస్ట్రేషన్ ఫీజు కింద చెల్లించాలి. వికలాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న వారు డిసెంబర్ 22 నుంచి 25, 2023 వరకు ఏవైనా తప్పులు దొర్లితే దరఖాస్తు సవరణ చేసుకోవచ్చు.

**ఖాళీల వివరాలు..**

న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో)లో 102 ఖాళీలు ఉన్నాయి.
జూనియర్ అసిస్టెంట్-కమ్ టైపిస్ట్ పోస్టులు: 50
స్టెనోగ్రాఫర్ పోస్టులు : 52
మోతిహారి (బీహార్)లోని మహాత్మాగాంధీ సెంట్రల్ యూనివర్సిటీలో 48 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

**ముఖ్యమైన తేదీలు..**

ఆన్‌లైన్ దరఖాస్తుకు ప్రారంభ తేదీ: డిసెంబర్ 1, 2023.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ (ఎంజీసీయూ/ ఇగ్నో): డిసెంబర్ 21, 2023.
దరఖాస్తు సవరణ తేదీలు: డిసెంబర్ 22 నుంచి 25-12-2023 వరకు.

**ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పెంపు**

వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఇంటర్మీడియెట్ మొదటి, రెండో ఏడాది జనరల్, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు ఇంటర్ బోర్డు పొడిగించింది. ఆలస్య రుసుం లేకుండా ఫీజు చెల్లించేందుకు నవంబర్ 30తో గడువు ముగిసింది. ఈ గడువును మరో ఐదురోజులు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సౌరభ్‌గౌర్ ఉత్తర్వులు ఇచ్చారు.రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు ఆలస్య రుసుం లేకుండా ఫీజు చెల్లింపుకు డిసెంబర్ 5 వరకు అవకాశం కల్పించారు. రూ.1000 ఆలస్య రుసుంతో డిసెంబర్ 15 వరకు చెల్లించవచ్చు. మొదటి/ రెండో సంవత్సరం థియరీ పరీక్షలకు రూ.550, రెండో ఏడాది జనరల్, ఒకేషనల్ ప్రాక్టికల్స్‌కు రూ.250, బ్రిడ్జి కోర్సులకు రూ.150 చెల్లించాలి.

ఇంటర్ రెండేళ్ల థియరీ పరీక్షలకు రూ.1100, ఒకేషనల్ రెండేళ్ల ప్రాక్టికల్స్‌కు రూ.500, ఒకేషనల్ బ్రిడ్జి కోర్సుకు రూ.300 ఫీజు చెల్లించాలి. ఇప్పటికే ఇంటర్ పాసై ఇంప్రూవ్‌మెంట్ రాసేవారు రెండేళ్లకు కలిపి ఆర్ట్స్ కోర్సులకు అయితే రూ.1240, సైన్స్ కోర్సులకు అయితే రూ.1440 సంబంధిత కాలేజీల్లో చెల్లించాలి.

**ఎస్ఎస్‌సీ జేఈ టైర్-2 పరీక్ష అడ్మిట్ కార్డులు విడుదల**

దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలు, శాఖల్లో 1,324 జూనియర్ ఇంజినీర్ గ్రూప్-బి (నాన్ గెజిటెడ్) నియామకాలకు సంబంధించి టైర్-2 (పేపర్-2) పరీక్ష రాసేందుకు అడ్మిట్ కార్డులను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ విడుదల చేసింది. ఈ పరీక్షలు డిసెంబర్ 4వ తేదీన దేశ వ్యాప్తంగా పలు ప్రధాన పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. పేపర్-1లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదుచేసి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పేపర్-1 ఆన్‌లైన్‌లో నిర్వహించగా పేపర్-2 పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో డిస్క్రిప్టివ్ మోడ్‌లో రాత పరీక్షలు నిర్వహిస్తారు. ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పేపర్ 1 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం, కీలను డిసెంబర్ 13వ తేదీలోగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**జేఈఈ మెయిన్స్ దరఖాస్తు గడువు పొడిగింపు..**

జేఈఈ మెయిన్స్ (జనవరి) 2024 ఆన్‌లైన్ దరఖాస్తు గడువును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పొడిగించింది. జేఈఈ మెయిన్స్ తొలి విడత దరఖాస్తు గడువు నవంబర్ 30వ తేదీతో ముగియగా ఆ గడువును డిసెంబరు 4వ తేదీ (రాత్రి 9 గంటల) వరకు పొడిగిస్తూ ఎన్టీఏ ప్రకటన వెలువరించింది. ఈ మేరకు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) సవరించిన టైంటేబుల్‌ను వెల్లడించింది. ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవల్సిందిగా సూచించింది. దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 1వ తేదీన మొదలైంది. సమర్పించిన దరఖాస్తుల్లో పొరపాట్లు ఉంటే వెబ్‌సైట్‌లో డిసెంబరు 6 నుంచి 8వ తేదీ వరకు సవరించుకోవచ్చని ఎన్‌టీఏ పేర్కొంది. జేఈఈ మెయిన్స్ తొలివిడత పరీక్ష దేశవ్యాప్తంగా 2024 జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకూ జరగనుంది.

ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, కేంద్రప్రభుత్వ నిధులతో నడిచే ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలు పొందగోరే విద్యార్థులు జేఈఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించవల్సి ఉంటుంది. ఇక రెండోవిడత పరీక్ష వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరుగుతుంది. జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్ష ఫలితాలు ఫిబ్రవరి 12న వెల్లడి స్తారు. తెలుగు సహా దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం 13 ప్రధాన భాషల్లో జేఈఈ మెయిన్స్ పరీక్ష జరగనుంది. జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన వారిలో దాదాపు 2.5లక్షల మందిని అడ్వాన్స్‌డ్ రాసేందుకు అనుమ తిస్తారు.

**భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్‌లో 398 ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీలు..**

తమిళనాడు రాష్ట్రం తిరుచిరాపల్లిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (BHEL) 2023-24 విద్యాసంవత్సరానికి గానూ వివిధ విభాగాల్లో ట్రేడ్ అప్రెంటిస్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, టర్నర్, మెషినిస్ట్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, ప్లంబర్, కార్పెంటర్, మోటార్ మెకానిక్ ట్రేడుల్లో ఖాళీలున్నాయి. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 398 ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత విభాగంలో ఐటీఐ ఉత్తీర్ణత పొంది ఉండాలి. 2021, 2022, 2023 సంవత్సరాల్లో ఐటీఐలో ఉత్తీర్ణత పొందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవ డానికి అర్హులు.

**వయోపరిమితి..**

అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేసుకునే వారి వయసు నవంబర్ 1, 2023వ తేదీ నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్ల సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు డిసెంబర్ 1, 2023వ తేదీ రాత్రి 11 గంటల 45 నిమిషాల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత పరీక్ష మార్కులు, అసెస్‌మెంట్ టెస్ట్, ఫిజికల్ ఫిట్‌నెస్ స్టాండర్డ్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు. అసెస్‌మెంట్ టెస్ట్ తేదీ ఎప్పుడనేది త్వరలో ప్రకటిస్తారు.

**విభాగాల వారీగా అప్రెంటిస్ ఖాళీల వివరాలు**

ఏసీ మెకానిక్ ఖాళీలు : 5
కార్పెంటర్ ఖాళీలు : 3
ఎలక్ట్రీషియన్ ఖాళీలు : 36
ఫిట్టర్ ఖాళీలు : 178
ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ ఖాళీలు : 9
మెషినిస్ట్ ఖాళీలు : 28
మసోన్ ఖాళీలు : 6
మోటర్ మెకానిక్ ఖాళీలు :8
ప్లంబర్ ఖాళీలు : 2
టర్నర్ ఖాళీలు : 23
వెల్డర్ ఖాళీలు : 100

**ముఖ్య తేదీలు**

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబర్ 1, 2023.
పరీక్షకు ఎంపికైన అభ్యర్థుల జాబితా వెల్లడి: డిసెంబర్ 2, 2023.

**సీటెట్ జవవరి 2024 తుది గడువు పొడిగింపు..**

సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్ జవవరి 2024) తుది గడువును పొడిగిస్తూ సీబీఎస్సీ ప్రకటన వెలువరించింది. నవంబర్ 30వ తేదీతో తుదిగడువు ముగియ నుండగా దానిని డిసెంబర్ 1వ తేదీ వరకు పొడిగించారు.

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జేఈ రాత పరీక్ష తుది కీ విడుదల**

దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలు, శాఖల్లో 1,324 జూనియర్ ఇంజినీర్ గ్రూప్-బి (నాన్ గెజిటెడ్) నియామకాలకు సంబంధించి రాత పరీక్ష (పేపర్-1) కు సంబంధించిన తుది ఆన్సర్ కీను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ విడుదల చేసింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రోల్ నంబర్, పాస్‌వర్డ్ నమోదు చేసి ప్రశ్నపత్రం, కీలను డిసెంబర్ 13వ తేదీలోగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**డిసెంబర్ 1 నుంచి ఇగ్నో పరీక్షలు**

ఇగ్నో నిర్వహించే డిసెంబర్ 2023 టర్మ్ ఎండ్ పరీక్షలు డిసెంబర్ 1 నుంచి జనవరి 9వ తేదీ వరకు జరుగుతాయని ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ వెల్లడించారు. విజయవాడ పరిధిలో ఏడు విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, ఆదోని, అనంతపురంలో పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అర్హులైన అభ్యర్థులందరూ ఇగ్నో అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



# ఏపీపీఎస్సీ గ్రూప్-2 సిలబస్‌లో కీలక మార్పులు..

ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ఖాళీల భర్తీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వచ్చే వారంలో నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇప్పటికే గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ ఆమోదం తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ మేరకు త్వరలో ప్రకటన విడుదల చేయనున్నట్లు ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ గతంలో వెల్లడించారు.

ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఏపీపీఎస్సీ గ్రూప్-2 రాత పరీక్షలకు కొత్త సిలబస్ విడుదల చేసింది. మొత్తం 450 మార్కులకు గాను రెండు దశల రాత పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు అప్పట్లో ప్రకటించింది. మొదటి దశ (ప్రిలిమ్స్)లో 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. రెండో దశలో 300 మార్కులకు మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తారు. అయితే మొదటి దశ పరీక్ష అయిన ప్రిలిమ్స్‌లో అర్హత సాధిస్తేనే మెయిన్స్‌కు ఎంపికవుతారు.

కాగా తాజాగా గ్రూప్-2 సిలబస్‌లో ఏపీపీఎస్సీ కొన్ని కీలక మార్పులు చేసింది. ప్రిలిమ్స్‌లో కొత్తగా భారతీయ సమాజం టాపిక్‌ను చేర్చారు. దీంతో ప్రిలిమినరీ పరీక్షలో భారతదేశ చరిత్ర, భూగోళశాస్త్రం, భారతీయ సమాజం, కరెంట్ అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ అంశాల నుంచి 150 మార్కులకు ప్రశ్నలు రానున్నాయి. మెయిన్స్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ 150 మార్కులకు ఉంటుంది. అంటే మొత్తం 300 మార్కులకు పరీక్ష ఉంటుంది. మెయిన్స్ పేపర్ 1 పరీక్షలో ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర, భారత రాజ్యాంగం అంశాలు ఉంటాయి. పేపర్-2లో భారతదేశ-ఏపీ ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ టాపిక్‌ల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

**ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్ష విధానం..**

గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్ష 150 మార్కులకు ఉంటుంది. భారతదేశ చరిత్ర (ప్రాచీన, మధ్య, ఆధునిక చరిత్ర)లో 30 మార్కులకు 30 ప్రశ్నలు, భూగోళశాస్త్రం(జనరల్, ఫిజికల్ జాగ్రఫీలో 30 మార్కులకు 30 ప్రశ్నలు, ఎకనమిక్ జాగ్రఫీ ఆఫ్ ఇండియా అండ్ ఏపీలో 30 మార్కులకు 30 ప్రశ్నలు, హ్యూమన్ జాగ్రఫీ ఆఫ్ ఇండియా అండ్ ఏపీ)లో 30 మార్కులకు 30 ప్రశ్నలు, భారతీయ సమాజం (స్ట్రక్చర్ ఆఫ్ ఇండియన్ సొసైటీ, సోషియల్ ఇష్యూస్, వెల్ఫేర్ మెకానిజం)లో 30 మార్కులకు 30 ప్రశ్నలు, కరెంట్ అఫైర్స్ (రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సమకాలీన అంశాలు)లో 30 మార్కులకు 30 ప్రశ్నలు, మెంటల్ ఎబిలిటీ (లాజికల్ రీజనింగ్,మెంటల్ ఎబిలిటీ, బేసిక్ న్యూమరసీ)లో 30 మార్కులకు 30 ప్రశ్నలు.. మొత్తం 7 అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

**ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష విధానం..**

గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష 300 మార్కులకు ఉంటుంది. పేపర్-1 (ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర, భారత రాజ్యాంగం)లో 150 మార్కులకు 150 ప్రశ్నలు అడుగుతారు. పేపర్-2 (భారతదేశ, ఏపీ ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ)లో 150 మార్కులకు 150 ప్రశ్నలు అడుగుతారు.

## ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి

### కూరగాయల బండి అందజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్‌న్యూస్: అచ్చంపేట మండల పరిధిలోని కొండూరు గ్రామపంచాయతీలోని నిండుజర్ల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన పేరు పోగు గురునాధానికి నాలుగు చక్రాల కూరగాయల బండిని పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆర్థిక సహాయ సహకారంతో మండల నాయకులు గ్రామ నాయకులు ద్వారా అందజేసినారు. నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ఆర్థికంగా సహాయం చేస్తూ వారికి నేనున్నాననే భరోసా కల్పిస్తూ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి మానవత్వాన్ని చాటుకుంటున్నారని స్థానిక నాయకులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పులి తిరపతి స్వామి గ్రామ మాజీ సర్పంచ్ ఆలా భాగేశ్వరావు గ్రామ పార్టీ అధ్యక్షులు గాదే లక్ష్మి కోటయ్య మాజీ ఎంపీటీసీలు నాగన బోయిన గంగ మర్రి కాటమరాజు మండల బీసీ నాయకులు ఎనుముల నాగరాజు పులి వీరంరాజు జింక నాగేశ్వరావు కడిమల్ల అంకమ్మరాజు పులి నాగరాజు పులి కోటేశ్వరావు పాల్గొన్నారు.

# వై నీడ్ జగన్ కార్యక్రమం పున ప్రారంభం ... సామాజిక న్యాయానికి పెద్దపేట వేసాం



పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్: గురజాల నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆవశ్యకత కార్యక్రమం పునః ప్రారంభం చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి తెలిపారు. పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా లో సోమవారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వై నీడ్ జగన్ కార్యక్రమం ప్రారంభమై తుఫాను కారణంగా నిలిచిపోయింది అన్నారు. మరలా ఈ కార్యక్రమం మంగళవారం నుండి ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వారి పరిధిలోగల వాలంటీర్లు సహకారంతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం జరుగుతుందన్నారు. మరో రెండు మూడు రోజుల్లో నియోజకవర్గంలో వై నీడ్ జగన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. గురజాల నియోజకవర్గంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామన్నారు. నామినేటెడ్ పదవులలో ఓసి భాగానికి రిజర్వు కాగా, వాటిలో బలహీన, దళిత, మైనార్టీ వర్గాలకు స్థానం కల్పించామన్నారు. 70 సంవత్సరాల సుదీర్ఘకాలంలో కేవలం తన హయాంలోని ముస్లింలకు సముచిత స్థానం కల్పించి వారినీ నామినేటెడ్ పదవులను కల్పించామన్నారు. వీటిలో పిడుగురాళ్ల, దాచేపల్లి మార్కెట్ యార్డు చైర్మన్లు గా బీసీ, ఎస్సీ, మైనార్టీ నాయకులను నియమించడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలో అత్యధికంగా నిధులు మంజూరై అభివృద్ధి చెందిన ఐదు నియోజకవర్గాలలో గురజాల ఒకటి అన్నారు. మారుగా 3471 కోట్లకు నియోజకవర్గ అభివృద్ధి చేస్తున్నామన్నారు. వీటిలో 1500 కోట్లు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, 1900 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. నియోజకవర్గంలో 2019కి ముందు వున్న అరాచక విధానాలకు స్వస్తి పలికి అభివృద్ధి వైపు పయనిస్తున్నామన్నారు. అత్యంత దారుణ పరిస్థితుల్లో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను గురజాల నియోజకవర్గం నుండి పోటీకి నిలబెట్టడం జరిగిందన్నారు. అనంతరం 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొనవడం తన ధ్యేయంగా నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో అభివృద్ధిలో ముందంజలో ఉంచడం జరిగింది అన్నారు. నియోజకవర్గంలో గత నాలుగున్నర సంవత్సరాల క్రితం ఉన్న పరిస్థితులకు, నేడు నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులకి చాలా తేడా ఉందన్నారు. ఆనాడు అధికారం, అహంకారంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. తాను గురజాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తానన్నట్లు ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టి చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి: సీఎం జగన్, మంత్రి రజిని



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో డా. వైయస్ఆర్ ఆరోగ్యశ్రీకి మరిన్ని మెరుగులు దిద్దుతూ చికిత్స ఖర్చులను రూ.25 లక్షలకు పెంచడంతో పాటు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్యం కోసం జగనన్న ప్రభుత్వం ఇతోధికంగా ఖర్చు చేస్తుందన్నారు. తాజాగా ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తృత పరిచారన్నారు. దీనిపై విస్తృత అవగాహన కల్పించి అందరికి ఆరోగ్యం అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంల్ పలువురు వైద్య,ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వున్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహొత్సవం

రెంటచింతల మేజర్‌న్యూస్: రెంటచింతల ఆంజనేయ స్వామి మన్యంలో మంగళవారం రాత్రి శ్రీహరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారి మహ పాడి పూజ మరియు అగ్నిగుండం నిర్వహి స్తునట్లు గురుస్వామి గుంటుపల్లి ఆంథోని వరప్రసాద్ సోమ వారం తెలిపారు. మన్యంలో గత 30సం అయ్యప్ప స్వామికి మహా పడిపూజ స్వామివారికి 18రకాల పాంచా మృతా భిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని స్వామి వారి కృపాకు పాత్రులు కావలని ఆయన కోరారు. 175వ సారి అగ్నిగుండ ప్రవేశము. 40 తొమ్మిదవ సారి శబరిమల యాత్ర చేస్తున్నాను అని తెలిపారు.

## ఒక్క అడుగుతో మొదలై... ఆంధ్రప్రజల అభిమాన తరంగమైన యువగళం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టి యువగళం పాదయాత్ర ఒక్క అడుగుతో మొదలై, నేడు ఆంధ్ర ప్రజల అభిమాన తరంగంగా మారిందని మాజీమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. యువగళం సభా ఏర్పాట్లు, జనసమీకరణను పర్యవేక్షిస్తున్న ప్రత్తిపాటి సోమవారం పాత్రికేయులతో మాట్లాడారు. ఓటమి భయంతో వణికిపోతున్న జగన్ సర్కారు అడుగడుగునా ఆటంకాలు కలిగించినా వెనకడుగు వేయకుండా సాగిన యువగళం యాత్ర దారి పొడవునా ఎన్నో మార్పులకు బీజం వేసిందని, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిందని ప్రత్తిపాటి తెలిపారు. జనవరి 27న ప్రారంభమైనప్పటి నుంచి 10 నెలల 22 రోజుల పాటు సాగిన యాత్రకు ప్రతిచోట జనం నీరాజనాలు పట్టారని, పార్టీకి నూతన జవసత్వాలు అందించారని ప్రత్తిపాటి హర్షం వ్యక్తం చేశారు. అదే స్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోయేలా యువగళం ముగింపు సభకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శ్రేణులంతా ఆ పనుల్లోనే నిమగ్నమయ్యారని ప్రత్తిపాటి అన్నారు. పార్టీ అధిష్ఠానం ఈ సభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో విశాఖ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, యువగళం జైత్రయాత్ర విజయోత్సవ సభ ఆర్థిక వనరుల కమిటీ సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, బీసీ జనార్ధన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ నెల 20న జరగనున్న యువగళం పాదయాత్ర ముగింపు, ఎన్నికల శంఖారావం సభకు జన సమీకరణపై చర్చించారు. విశాఖ పార్లమెంట్ పరిధిలో జన సమీకరణకు సంబంధించిన బాధ్యతలను కూడా ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షిస్తున్నారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి రాష్ట్రంలో ప్రతి పల్లె నుంచి యువగళం సభకు ప్రజలు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అందుకు సంబంధించి 19వ తేదీనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక రైళ్లు బయల్దేరతాయని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు జరిగిన రాజకీయ యాత్రలు అన్నింటి కంటే భిన్నంగా సాగిన యువగళం ఆశించిన లక్ష్యాలు ఎప్పుడో చేరుకుందని, పార్టీ, యువనాయకుడు లోకేశ్ అన్నివర్గాలకు చేరువ అయ్యారన్నారు. ప్రత్యేకించి ప్రతిప్రాంతంలో లోకేష్‌ను ప్రజలంతా ఆదరించి, అభిమానించిన తీరు తెలుగు దేశం పార్టీకి తిరిగి గెలుపుబాటలు వేసినట్లైందని అన్నారు. వారందరి ఆకాంక్షాలకు అద్దం పట్టేలా త్వరలోనే రాష్ట్రంలో రాజకీయ మార్పు సాధించి తీరుతాం అని తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త ప్రతిన బూనాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులున్నారు.